https://teluguislam.net



# సహ్‌రీ మరియు ఇఫ్తార్

**37వ అంశం :** సహ్‌రీ భుజించటంలో శుభం ఉంది.

**38వ అంశం :** నిద్ర మేల్కొన్న తర్వాత ఉద్దేశ్యపూర్వకంగా సహ్‌రీ భోజనం వదలి పెట్టకూడదు

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "تَسَحَّرُوْا فَإِنَّ فِي السُّحُوْرِ بَرَكَةً". متفق عليه[1]

హజ్రత్ అనస్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: సహ్‌రీ భుజించండి. నిశ్చయంగా సహ్‌రీ భోజనంలో శుభం ఉంది. *(బుఖారీ-ముస్లిం)*[1]

**39వ అంశం :** రమజాన్ మాసంలో ఫజ్ర్ అజాన్‌కు ముందు సహ్‌రీ కోసం అజాన్ ఇవ్వటం సంప్రదాయం

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ بِلَالًا كَانَ يُؤَذِّنُ بِلَيْلٍ، فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: "كُلُوْا وَاشْرَبُوْا حَتَّى يُؤَذِّنَ ابْنُ أُمِّ مَكْتُوْمٍ فَإِنَّهُ لَا يُؤَذِّنُ حَتَّى يَطْلُعَ الْفَجْرُ". متفق عليه[2]

హజ్రత్ ఆయిషా (రజి అన్హా) కథనం : హజ్రత్ బిలాల్ (రజి) రాత్రి మిగిలుండగానే అజాన్ ఇచ్చేసేవారు. అందుకే దైవప్రవక్త (సల్లం) "ఇబ్నె ఉమ్మె మక్తూమ్ అజాన్ ఇచ్చేవరకూ (నిస్సంకోచంగా) తినండి, త్రాగండి. ఎందుకంటే ఉషోదయం అయితేగాని ఆయన అజాన్ ఇవ్వరు" అని ఉపదేశించారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**40వ అంశం :** ఇఫ్తార్‌లో త్వరపడటం, ఆలస్యంగా సహ్‌రీ చేయుటం దైవప్రవక్తల విధానం.

عَنْ أَبِي الدَّرْدَاءِ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ ثَلَاثٌ مِنْ أَخْلَاقِ النُّبُوَّةِ تَعْجِيْلُ الْإِفْطَارِ وَتَاخِيْرُ السُّحُوْرِ وَوَضْعُ الْيَمِيْنِ عَلَى الشِّمَالِ فِي الصَّلَاةِ. رواه الطبراني[1] (صحيح)

హజ్రత్ అబూదర్దా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: (1) త్వరగా ఇఫ్తార్ (ఉపవాస విరమణ) చేయటం (2) ఆలస్యంగా సహ్‌రీ భుజించటం (3) నమాజులో ఎడమ చేతిమీద కుడిచేయి పెట్టుకోవటం- ఈ మూడూ దైవప్రవక్తల నడవడికలు. *(తబ్రానీ-సహీహ్)*[3]

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 665వ హదీసు*

*2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 663వ హదీసు*

*3) అల్‌బానీగారి సహీహ్ జామే సగీర్ మూడోభాగం 3034వ హదీసు*

https://teluguislam.net


**41వ అంశం :** సహరీ తిన్నప్పుడు అజాన్ మొదలయితే వెంటనే అన్నం వదలి పెట్టకుండా త్వరత్వరగా తినేయాలి

عَنْ أَبِی هُرَيْرَةَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِذَا سَمِعَ أَحَدُكُمُ النِّدَاءَ وَالْإِنَاءُ عَلَى يَدِهِ فَلَا يَضَعْهُ حَتَّى يَقْضِيَ حَاجَتَهُ مِنْهُ)

رواه أبوداود (حسن)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : పానీయ పాత్ర చేత్తో పట్టుకొని (తాగుతూ) ఉన్నప్పుడే అజాన్ మొదలయితే వెంటనే దాన్ని వదలిపెట్టనక్కర్లేదు. అవసరాన్ని పూర్తి చేసుకున్న తర్వాతే వదలిపెట్టాలి. (అబూదావూద్-హసన్)[1]

**42వ అంశం :** సూర్యుడు అస్తమించిన తర్వాతే ఉపవాసాన్ని విరమించాలి (ఇఫ్తార్ చేయాలి)

عَنْ عُمَرَ رَضِیَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ: (إِذَا أَقْبَلَ اللَّيْلُ مِنْ هٰهُنَا وَأَدْبَرَ النَّهَارُ مِنْ هٰهُنَا وَغَرَبَتِ الشَّمْسُ فَقَدْ أَفْطَرَ الصَّائِمُ) متفق عليه

హజ్రత్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఇటు నుంచి రాత్రి కమ్ముకొని వచ్చి, పగలు అటువైపు వెళ్ళిపోయి సూర్యుడు అస్తమించగానే ఉపవాసి తన ఉపవాసాన్ని విరమించుకోవాలి. (బుఖారీ-ముస్లిం)[2]

గమనిక : విమానంలో ప్రయాణం చేస్తున్నప్పుడు ఇఫ్తార్ సమయానికి ఇంకా పదిహేను నిముషాలే ఉన్నా, విమానం ఎగురుతున్న ఎత్తులో ఉన్నవారికి సూర్యుడు ఒక గంట తర్వాత అస్తమించే సూచనలున్నప్పుడు విమానంలో ఉన్నవారు ఒక గంట తర్వాత (అంటే సూర్యాస్తమయం తర్వాతే) ఉపవాసం విరమించాలి. అదే విధంగా సహరీ సమయాన్ని కూడా సమకాలీన పరిస్థితి, ప్రదేశానికనుగుణంగానే నిర్ణయించటం జరుగుతుంది. వాస్తవం దేవునికే బాగా తెలుసు.

**43వ అంశం :** ఖర్జూర పండ్లు లేదా ఎండు ఖర్జూర్లు లేదా నీళ్లతో ఇఫ్తార్ చేయుటం సంప్రదాయం

**44వ అంశం :** ఉప్పుతో ఇఫ్తార్ చేయటం దైవప్రవక్త విధానం కాదు

1) అల్‌బానీగారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2060వ హదీసు
2) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 668వ హదీసు

https://teluguislam.net



عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُفْطِرُ عَلَى رُطَبَاتٍ قَبْلَ أَنْ يُصَلِّيَ فَإِنْ لَّمْ تَكُنْ رُطَبَاتٍ فَعَلَى تَمَرَاتٌ فَإِنْ لَّمْ تَكُنْ حَسَا حَسَوَاتٍ مِنْ مَاءٍ. رواه أبوداود والترمذي (حسن)

హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) (మగ్రిబ్) నమాజుకు ముందు ఖర్జూర పండ్లతో ఉపవాసాన్ని విరమించేవారు. ఒకవేళ ఖర్జూర పండ్లు లభించకపోతే ఎండు ఖర్జూర్లతో విరమించేవారు. అవీ లభించని పక్షంలో కాసిన్ని నీళ్లతో ఉపవాసం విరమించే వారు.

(అబూదావూద్, తిర్మిజీ-హసన్)[1]

**45వ అంశం:** ఉపవాస విరమణ సమయంలో ఈ క్రింది విధంగా ప్రార్థించటం సంప్రదాయం

عَنْ مُعَاذِ بْنِ زُهْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ : إِنَّ النَّبِيَّ ﷺ كَانَ إِذَا أَفْطَرَ قَالَ : اَللّٰهُمَّ لَكَ صُمْتُ وَعَلَىٰ رِزْقِكَ أَفْطَرْتُ . رَوَاهُ أَبُوْدَاوُدَ .

1) హజ్రత్ ముఆజ్ బిన్ జుహరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఉపవాస విరమణ సమయంలో ఈ విధంగా పలికేవారు : اَللّٰهُمَّ لَكَ صُمْتُ وَعَلَىٰ رِزْقِكَ أَفْطَرْتُ

"అల్లాహుమ్మ లకాసుంతు వఅలా రిజ్ఖిక అఫ్తర్తు"

ఓ అల్లా నేను నీ కొరకు ఉపవాసం వున్నాను మరియు నీవు సమకూర్చిన ఆహారంతోనే ఉపవాసాన్ని విరమిస్తున్నాను.

(అబూదావూద్ - హసన్)[2]

عَنِ ابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: كَانَ النَّبِيُّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ قَالَ: (ذَهَبَ الظَّمَأُ وَابْتَلَّتِ الْعُرُوْقُ وَثَبَتَ الْأَجْرُ إِنْ شَاءَ اللهُ). رواه ابوداود (حسن)

2) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఉపవాస విరమణ సమయంలో ఈ విధంగా పలికేవారు :

"జహబజ్జమ్‌వు వబ్‌తల్లతిల్ ఉరూఖు వ సబ్బతిల్ అజ్రు ఇన్‌షాఅల్లాహ్"

దాహం తీరింది, నరాలు తడి ఆరగించాయి. దైవం తలిస్తే పుణ్యం కూడా ఖాయమే.

(అబూదావూద్-హసన్)[3]

**46వ అంశం :** ఇఫ్తార్ చేయించేవారికి ఇఫ్తార్ చేసినవారికి లభించినంత పుణ్యం లభిస్తుంది

---

1) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2065వ హదీసు

2) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ 1994వ హదీసు

3) అల్‌బానీ గారి సహీహ్ సుననె అబూదావూద్ రెండో సంపుటి 2066వ హదీసు

https://teluguislam.net



عَنْ زَيْدِ بْنِ خَالِدِ الْجُهَنِيِّ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ مَنْ فَطَّرَ صَائِمًا كَانَ لَهُ مِثْلُ أَجْرِهِ غَيْرَ أَنَّهُ لَا يَنْقُصُ مِنْ أَجْرِ الصَّائِمِ شَيْئًا. رواه الترمذی[1] (صحیح)

హజ్రత్ జైద్ బిన్ ఖాలిద్ జుహ్నీ (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : ఉపవాసికి ఇఫ్తార్ చేయించినవారికి కూడా ఉపవాసికి లభించినంత పుణ్యం లభిస్తుంది. దానివల్ల ఉపవాసి పుణ్యంలో ఎలాంటి లోటూ రాదు.

(తిర్మిజీ-సహీహ్)[1]

**47వ అంశం : ఇఫ్తార్ చేయించిన వారిని ఈ క్రింది విధంగా దీవించాలి**

عَنْ أَنَسٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: كَانَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ إِذَا أَفْطَرَ عِنْدَ قَوْمٍ قَالَ: أَفْطَرَ عِنْدَكُمُ الصَّائِمُوْنَ وَأَكَلَ طَعَامَكُمُ الْأَبْرَارُ وَتَنَزَّلَتْ عَلَيْكُمُ الْمَلَائِكَةُ. رواہ احمد[2] (صحیح)

హజ్రత్ అనస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఎవరి దగ్గరయినా ఇఫ్తార్ (ఉపవాస విరమణ) చేస్తే వారిని ఈ విధంగా దీవించేవారు.

"అఫ్తర ఇందకు ముస్సాయిమూన వ అకల తఆమకుముల్
అబ్రారు వ తనజ్జలత్ అలైకుముల్ మలాయికతు".

ఉపవాసులు మీ ఇంట్లో ఉపవాసాన్ని విరమించారు. సజ్జనులు మీ భోజనం తిన్నారు. దైవదూతలు మీ కోసం కారుణ్య ప్రార్థనలు చేయుదురు గాక!

(అహ్మద్-సహీహ్)[2]

---

1) అల్‌బానీగారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 647వ హదీసు

2) అల్‌బానీగారి సహీహ్ జామె సగీర్ నాల్గో సంపుటి 4553వ హదీసు